క్లుప్తంగా

నేటి నుంచి కృష్ణాష్టమి

దేవాలయ వ్యవస్థాపకుడు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్



పూజలు చేస్తున్న శ్రీనివాగౌడ్, గ్రామస్తులు

షాబాద్: బుధవారం నుంచి 15వ తేదీ వరకు నాగర్‌గూడ శ్రీ కృష్ణాదేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపకుడు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలశస్థాన, కంకణధారణ, అభిషేకం, యజ్ఞం, 7నుంచి 15వ తేదీ వరకు ప్రతి రోజు అభిషేకం, అర్చన, తీర్థప్రసాద వితరణ, అర్చన యజ్ఞం ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

షాద్‌నగర్‌రూరల్: మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రామారావు, జనార్దన్, పాండు, సత్యనారాయణగౌడ్, నాగేశ్వర్, కాశన్న, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



పూజలో పాల్గొన్న పత్యానాయక్, నాయకులు

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లిలో మంగళవారం సాయంత్రం ఎల్లమ్మతల్లి బోనాల పండుగ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆమనగల్లు మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, స్థానిక నాయకులు రాములు, ఆంజనేయులు యాదవ్, పరమేశ్‌గౌడ్, రమేశ్‌నాయక్, జంతుకరాములు, అల్లాజీ, జంగయ్య, శ్రీశైలం, కృష్ణయ్య, వెంకటయ్య, పర్వతాలు, గణేశ్, గిరి, ఎల్లయ్య, అల్లాజీ పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన

రాజేంద్రనగర్: డివిజన్‌లో భారీవర్షాల కారణంగా కలిగిన ఇబ్బందులను పరిష్కరించేందుకు కార్పొరేటర్ అర్చనాజయప్రకాష్ అధికారులతో కలిసి పర్యటించారు. బుద్వేల్‌లో ఏర్పడిన గుంతలను ఆమె పూడ్చి వేయించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు, సిబ్బందితో కలిసి సమస్యను పరిష్కరించారు. డీఈ, ఏఈ, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సుచిత్రకు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు



అవార్డు అందుకున్న శాస్త్రవేత్త సుచిత్ర

ఏజీవర్సిటీ: కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఫల పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ సుచిత్ర ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డును అందుకున్నారు. వివిధ రకాల పండ్లలలో చేస్తున్న పరిశోధనలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డును అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా సీనియర్ శాస్త్రవేత్త ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా

శంషాబాద్: సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా రెండోరోజుకు చేరింది. మంగళవారం మండల వనరుల కేంద్రం వద్ద వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజీజ్ మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా చాకిరి చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. గతంలో హామీ ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించి డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. సంపత్, సాయి, మజూర్, పద్మ, నాగమణి తదితరులున్నారు.

లోతట్టు.. జలమయం

జిల్లా వ్యాప్తంగా వర్షం పడింది. మండల పరిధిలో మంగళవారం తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆయా పనులకు వెళ్లేవారు, ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారితోపాటు పలు గ్రామాల రోడ్లపై నీరు చేరి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. మొయినాబాద్ మండల కేంద్రంలోని గ్రంథాలయం భవనంలోకి వరద చేరింది. చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, కొందుర్గు, వికారాబాద్ జిల్లా పూడూరులో భారీ వర్షం పడింది. ఏట్ల ఎర్రవల్లి, బొబ్బిలిగామ, మీరాపూర్ వాగులు పొంగాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. తాళ్లపల్లి, నాగర్‌గూడ, తిమ్మారెడ్డిగూడ, చందనవెల్లి ఈసీ వాగులు ప్రవహిస్తున్నాయి. వెంకటాపూర్ వద్ద ఈసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ శ్రీరాంనగర్, అమ్డాపూర్, బాకారం గ్రామాల వద్ద ఉప్పొంగింది. పరివాహక ప్రాంతంలోని పంటలన్నీ నీట మునిగాయి.

– సాక్షి నెట్‌వర్క్



షాబాద్: బొబ్బిలిగామలో బ్రిడ్జిపై నుంచి ప్రవహించడంతో నిలిచిపోయిన రాకపోకలు



మొయినాబాద్: అమ్డాపూర్ వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న ఈసీ వాగు



షాబాద్: తాళ్లపల్లిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



మొయినాబాద్ రూరల్: చిన్నవాగు వద్ద సందర్శకుల తాకిడి



బాకారం సమీపంలో పరవళ్లు తొక్కుతున్న ఈసీవాగు



చేవెళ్ల: వాగులో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తున్న దృశ్యం



మొయినాబాద్ : గ్రంథాలయం భవనంలోకి చేరిన వరద నీరు

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

మొయినాబాద్ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్

మొయినాబాద్‌రూరల్: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు, కరెంటు స్తంభాలు, వ్రేలాడుతున్న తీగలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మూసీ వాగు నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, చాకలిగూడ, వెంకటాపూర్, అమ్డాపూర్, కాశీంబౌలి, బాకారం, నాగిరెడ్డిగూడ మీదుగా హిమాయత్‌సాగర్‌లోకి ఉప్పొంగి ప్రవహిస్తున్న మూసీ వాగుతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసీ వాగు చిన్నమంగళారం, రెడ్డిపల్లి, మోత్కుపల్లి, చందానగర్, చిలుకూరు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

బీజేపీ నేతలపై విమర్శలు సరికాదు

శంషాబాద్: బీఆర్ఎస్ నేతలు ప్రత్యర్థి పార్టీ నేతలపై విమర్శలు మానుకుని వాస్తవాలను గుర్తించాలని బీజేవైఎం మండల దళిత మోర్చా నాయకుడు జనార్దన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్‌ను బీఆర్ఎస్‌నేత, సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ ఇస్తారి విమర్శించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పక్కదారి పడుతున్నది వాస్తవమా.. కాదా.. ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ నేతలకు వర్తిస్తున్న దానిపై పోరాటం చేస్తున్న బీజేపీనేతను విమర్శించడం సరికాదన్నారు. బీజేవైఎం నేతలు నర్సింగ్, సాయి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించండి

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మి

కొత్తూరు: ఆరోగ్యంపై మహిళలు జాగ్రత్తలు పాటించాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మి సూచించారు. మంగళవారం నందిగామ మండలకేంద్రంలోని పీహెచ్‌సీని పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళల్లో తరచుగా వచ్చే అనారోగ్య సమస్యలు, వాటి నివారణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పీహెచ్‌సీలు, ఆరోగ్యకేంద్రాల్లో మహిళలు, గర్భిణులకు అందిస్తున్న సేవల వివరాలను రిజిస్ట్రర్లలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు.



ఆశాలకు కిట్లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మి

ఆశాలకు హెచ్‌బీఎన్‌సీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు తులసీ, ఝూన్సీ, మానస, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో ఆంగ్లభాషకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: నేడు పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష ప్రాముఖ్యత పెరిగిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రతీ ఒక్కరికి ఆంగ్లంపై పట్టు సాధించాలనే ఆలోచన పెరుగుతుందన్నారు. మండలంలోని దేవునిఎర్రవల్లి సమీపంలో ప్రముఖ ఆంగ్లభాష బోధకుడు ఎఎస్‌రెడ్డి స్పోకెన్ ఇంగ్లీష్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు ప్రముఖ సాహితీవేత్త ప్రొద్దటూరు ఎల్లారెడ్డి, సర్పంచ్ శైలజ, విద్యాసంస్థల చైర్మన్ శ్రీశైలం ముఖ్య అతిథులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష ప్రతీ ఒక్కరికి అవసరంగా మారిందని, అందుకు ఈ ప్రాంతంలో ఉండే యువతకు ఇలాంటి కేంద్రాలు ఉపయోగపడుతాయని చెప్పారు. ప్రభుత్వం కూడా ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్లబోధనపై దృష్టి పెట్టిందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ప్రొద్దటూరు ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయలంటే యజ్ఞంలాంటిదన్నారు. ఈ కార్యకరమంలో వైస్ఎంపీపీ కె. శివప్రసాద్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, గుడిపల్లి నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



చేవెళ్ల: స్పోకెన్ ఇంగ్లీష్ కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మొయినాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నమంగళారం సర్పంచ్ సుకన్య హరిశంకర్‌గౌడ్‌తో పాటు ఎంపీటీసీ బట్టు మల్లేశ్, ఉపసర్పంచ్ గోపాల్, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా చేవెళ్ల ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. చిన్నమంగళారంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



కొందుర్గు: డాక్టర్ అమ్రిత జోసెఫ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆశా కార్యకర్తలు

కొందుర్గు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమ్రిత జోసెఫ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడారు. ఆశాలకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ప్రమాదబీమా క్రింద రూ. 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. సమస్యల సాధనకు ఈ నెల 11న చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజలి, పావని, సుందరమ్మ, సువర్ణ, బాలమణి, సంతోష, రాజేశ్వరి, యశోద, సుగుణ, జ్యోతి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కొందుర్గు మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం తహసీల్దార్ రమేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 11 నుంచి సమ్మె చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజియా బేగమ్, యామిని, శ్రీలత, భాగ్య, రమాదేవి, మాణమ్మ, నవనీత పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: చాలీచాలని జీతాలో ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని ఆలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశకార్యకర్తలకు నెలకు రూ. 18వేలు వేతనం ఇవ్వాలన్నారు. మండల అధ్యక్షురాలుగా అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా శాంత, సహాయ కార్యదర్శులుగా పావని, హేమలత, ఉపాధ్యక్షురాలుగా అనురాధ, పద్మా, సలహాదారులుగా ధనలక్ష్మిలను ఎంపిక చేశారు.

అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదుతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

కొత్తూరు: ఓ అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదుతో కొత్తూరు తహసీల్దార్ జానకి తమ పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయలేదని ఆరోపిస్తు పెంజర్ల గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గ్రామంలో ఉన్న పొలానికి సంబంధించిన పట్టాతో పొలాన్ని విక్రయించడానికి ఇతరులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివరించారు. సదరు కొనుగోలు దారుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం మంగళవారం ఉదయం స్లాట్ బుకింగ్ చేసినట్లు వివరించారు. రిజిస్ట్రేషన్‌కోసం కార్యాలయానికి వెళ్లగా ఎవరో ఒకవ్యక్తి వచ్చి తమ పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని తహసీల్దార్‌ను కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆ ప్రక్రియను ఆపేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆ వ్యక్తి సూచనతో తహసీల్దార్ పూర్తి వివరాలు, పత్రాలను సరిచూసుకోకుండానే సదరు వ్యక్తి చెప్పినట్లు తమ రిజిస్ట్రేషన్ ఆపివేయడం బాధాకరమన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం తాము కుటుంబ సభ్యులతో వేచి చూస్తున్నప్పటికీ తహసీల్దార్ కార్యాలయం నుంచి వెళ్లిపోయినట్లు బాధిత రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ విషయం గురించి తహసీల్దార్ జానకిని వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

మొయినాబాద్‌రూరల్: సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం గర్వకారణమని మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు బందయ్య అన్నారు. మంగళవారం కేతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, ఎన్కెపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షేహనాజ్‌లను సన్మానించారు.

షాబాద్‌లో..

షాబాద్: మండలనికి చెందిన సునీత, సరోజ, విమల, జయశ్రీ, మాలతి, కృష్ణకుమారి, డాక్టర్ వాచలకు మంత్రి సబితారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు అందజేశారు.

కేశంపేటలో..

కేశంపేట: పోమాల్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మాలతి, కేశంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ వీరారెడ్డి, ప్రాథమిక పాఠశాలలో నరేందర్‌రెడ్డి, కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఏలు శ్రీనివాససాగర్, శశికళ, కొండారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో సుచిత్రరెడ్డిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిని మండల విద్యాధికారి మనోహర్, కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యగౌడ్, రసూల్, ఎంఎల్ఓ గోపాల్‌నాయక్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాససాగర్, కరుణాకర్‌గౌడ్ తదితరులు అభినందించారు.



షాద్‌నగర్‌రూరల్: అవార్డు అందుకుంటున్న శ్రీదేవి

షాద్‌నగర్‌రూరల్‌లో..

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగలఅనితాహరినాథ్‌రెడ్డి అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు ఎంఈఓ శంకర్‌రాథోడ్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: పెద్దమంగళారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు భీమ్లా, వెంకటాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్, రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నారాయణగౌడ్, చందానగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గోపాల్, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రఘురాంలు ఎంపికయ్యారు.



షాబాద్: సన్మానిస్తున్న ఎంఈఓ శంకర్‌రాథోడ్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, కృష్ణ



అవార్డు అందుకుంటున్న మొయినాబాద్ మండల ఉపాధ్యాయులు



ఉత్తమ ఉపాధ్యాయులతో మండల విద్యాధికారి మనోహర్, హెచ్ఎం వెంకటయ్యగౌడ్



మొయినాబాద్‌రూరల్: జిల్లాస్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బందయ్య